బీఆర్ఎస్ మేని'ఫెస్టివల్'..!

ఖమ్మం రూరల్, అక్టోబర్ 15: మేని ఫెస్టో.. కార్యాచరణ ప్రణాళిక. తాము అధికారంలోకి వస్తే ప్రజల కోసం ఏమేం చేసేదీ, ఎలా చేసేదీ చెప్పే కార్యాచరణ ప్రణాళిక. అసెంబ్లీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ ప్రకటించిన మేని ఫెస్టో.. ప్రజలందరినీ ఆకట్టుకునేలా ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. బీఆర్ఎస్ శ్రేణులైతే.. ఆదివారం ఈ మేనిఫెస్టో ప్రకటన వెలువడగానే మేని'ఫెస్టివల్'(కార్యాచరణ ప్రణాళికా పండుగ)లాగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ ఆధ్వర్యంలో నాయకులు బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. బెల్లం వేణుగోపాల్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అంటేనే బడుగు, బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని అన్నారు. వారి అవసరాలకు అనుగుణంగానే మేనిఫెస్టో ఉన్నారు. గ్యాస్ సిలిండర్‌ను రూ.400కే ఇస్తామన్న ప్రకటన ఆర్థిక ప్రయోజనం కలిగిస్తుందన్నారు. పింఛన్లు, రైతుబంధు పెంపుపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నదని చెప్పారు. నిరుపేదల సంక్షేమంపై ఇంత శ్రద్ధ చూపుతున్న బీఆర్ఎస్‌ను ప్రజలు మరోమారు ఆశీర్వదిస్తారన్న విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అక్కిన పల్లి వెంకన్న, ముత్యం కృష్ణారావు, గద్దె సతీష్, కందాళ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల ఉదయ్ పాల్గొన్నారు.

సంబురాలు చేసుకున్న 'గులాబీ' శ్రేణులు

ఖమ్మం రూరల్: బాణసంచా కాలుస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

తిరుయలాయపాలెం: బీఆర్ఎస్ శ్రేణుల సంబురం

కూసుమంచి, అక్టోబర్ 15: కూసుమంచి బీఆర్ఎస్ శ్రేణులు బాణసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు-ప్రజాప్రతినిధులు బాలకృష్ణారెడ్డి, ఇంటూరి శేఖర్, బాణోత్ శ్రీనివాస్, వేముల వీరయ్య, బెల్లం వేణు, ఉన్నం బ్రహ్మయ్య, పాషబోయిన వీరన్న తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం, అక్టోబర్ 15: తిరుమలాయపాలెంలో బీఆర్ఎస్ శ్రేణులు స్వీట్లు పంచుకుని సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, నాయకులు కందాళ స్టాలిన్‌రెడ్డి, గుంటి పుల్లయ్య, ఆ లిస్యం నాగేశ్వరావు, బోడ మంచా నాయ క్, ఆర్మీ రవి, పోలెపొంగు వెంకటేశ్వర్లు, రామచంద్రు, చిర కృష్ణయ్య, గంట కృష్ణ, దొడ్డ స్టాలిన్ రెడ్డి, పరికపల్లి చంద్రశేఖర్, రేపాకుల రవి తదితరులు పాల్గొన్నారు.

27న జీళ్ల చెరువులో సీఎం సభ

సభాస్థలాన్ని పరిశీలించి, నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందాళ

కూసుమంచి, అక్టోబర్ 15: ఈ నెల 27న పాలేరు నియోజకవర్గంలోని జీళ్లచెరువుకు సీఎం కేసీఆర్ రానున్నారు. అక్కడ జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. సభాస్థలాన్ని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. సీఎం సభ విజయవంతానికి శ్రేణులు కృషి చేయాలని కోరారు. సభాస్థలం వద్ద పార్కింగ్, జన సమీకరణ తదితర అంశాలపై చర్చించారు. ఏసీపీ బస్వారెడ్డి, ఆత్మా చైర్మన్ రామసహాయం బాలకృష్ణ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీలు బాణోత్ శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షులు వేముల వీరయ్య, బెల్లం వేణు గోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, పాషబోయిన వీరన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులు నైపుణ్యం పెంచుకోవాలి

మాట్లాడుతున్న పిట్టల నాగేశ్వరరావు

ఖమ్మం రూరల్, అక్టోబర్ 16: గ్రామీణ వైద్యులు వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు కోరారు. సంఘం రూరల్ మండల వజ్రోత్సవం ఆదివారం మండల అధ్యక్షుడు పిడియాల భాస్కర్‌రావు అధ్యక్షతన మండలంలోని ఫంక్షన్ హాల్‌లో జరిగింది. నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయకులు పోతురాజు తిరుపయ్య, బి.నాగేశ్వరరావు, ఎ.వెంకటాచారి, డి. వెంకటరమణయ్య, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్య

కూసుమంచి రూరల్, అక్టోబర్ 15: మండలంలోని గైగొళ్లపల్లికి చెందిన కత్రోజ్ పాండురంగాచారి కుమారుడు వివేక్(23) ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు... ఏడాదిగా బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా వివేక్ పనిచేస్తున్నాడు. ఈ నెల 13న తన నివాసంలో ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు బెంగళూరు వెళ్లి, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని ఆదివారం స్వగ్రామానికి తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. అవివాహితుడైన వివేక్ ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో విపక్షాల గుండెల్లో రైళ్లు

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, అక్టోబర్ 15: బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో పార్టీ అధినేత కేసీఆర్ చేతుల మీదుగా బీ-ఫారం అందుకున్న తర్వాత మంత్రి మాట్లాడారు. అవకాశవాద రాజకీయాలు చేసే ప్రతిపక్ష పార్టీల నాయకులను బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కలవరపెట్టిందన్నారు. ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పదికి పది స్థానాలను కైవసం చేసుకుంటామన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో తెలంగాణలో దీపావళి ముందుగా వచ్చినట్లయిందన్నారు.

పార్టీ కార్యకర్తల సంబురాలు..

మ్యానిఫెస్టో విడుదల సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పిలుపు మేరకు ఆదివారం ఖమ్మం నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. పటాకులు కాల్చి సందడి చేశారు.

ఎమ్మెల్యే కందాళ పరామర్శ

కూసుమంచి రూరల్, అక్టోబర్ 15: మండలంలోని పోచారం గ్రామస్తురాలు లచ్చమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె ఇంటికి ఎమ్మెల్యే కందాళ ఆదివారం వెళ్లి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆమె మనవడైన ఎంపీటీసీ సభ్యుడు అంజయ్యను పరామర్శించారు. ఆయన వెంట ఆత్మ కమిటీ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్‌రావు, బీఆర్ఎస్ మండల కార్యదర్శి ఆసిఫ్ పాషా, రైతుబంధు సమితి మండల కన్వీనర్ రామ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సమ్మేళనానికి హాజరైన విద్యార్థులు, ఉపాధ్యాయులు

కూసుమంచి, అక్టోబర్ 15: కూసుమంచి ఉన్నత పాఠశాలలో 1985-1986 సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న విద్యార్థుల సమ్మేళనం ఆదివారం అదే హైస్కూల్ ఆవరణలో జరిగింది. జ్యోతి ప్రజ్వలనతో సమ్మేళనాన్ని జ్యోతి ప్రజ్వలనతో ఉపాధ్యాయురాలు విశాలాక్షి, మాజీ ఉపాధ్యాయురాలు జ్యోతి ప్రారంభించారు. ఇప్పటి వరకు చనిపోయిన 14 మంది సహాధ్యాయులు, ఏడుగురు ఉపాధ్యాయులకు సంతాపం తెలిపింది. డీవీ రమణ, జి.దుర్గయ్య, ఎ.వీరస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనంలో ఉపాధ్యాయులు శ్రీరామారావు, సత్తిరెడ్డి, బుచ్చిరెడ్డి, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు చౌడవపు రమేశ్, అళ్లగడప వెంకటేశ్వర్లు, బాణోత్ రాంబాబు, పిట్టల మల్సూర్, సీహెచ్ రవి, భగవాన్‌దాస్, నెల్లూరి వెంగళ్‌రావు, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కూరపాటి సుధాకర్, లత, రాధ, సులోచన, సుజాత, సావిత్రి, హైమావతి, అమరావతి నూరాణిబేగం పాల్గొన్నారు.

ఎక్సైజ్ కానిస్టేబుల్ దుర్మరణం

ఖమ్మం రూరల్, అక్టోబర్ 15: స్నేహితుడి అంత్యక్రియలకు వెళ్లి తిరుగు ప్రయాణమైన ఎక్సైజ్ కానిస్టేబుల్.. రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు.. సుజాతనగర్ మండలం స్టేషన్ బేతంపూడి గ్రామానికి చెందిన గుగులోత్ దినేష్(22), మధిరలో ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. ఖమ్మం నగరంలోని ద్వారకానగర్(గట్టయ్య సెంటర్)లో నివాసముంటున్నారు. తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో ఆదివారం తన మిత్రుడి అంత్యక్రియలకు హాజరయ్యారు. ఆ తర్వాత బైక్‌పై ఖమ్మం తిరుగు ప్రయాణమయ్యారు. రూరల్ మండలం తల్లంపాడు గ్రామం సమీపంలో దినేష్ బైక్‌ను, ఖమ్మం నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ట్యాంకర్ లారీ ఢీకొంది. తీవ్ర గాయాలతో దినేష్ అక్కడిక్కడే మృతి చెందారు. అతడి కుటుంబ సభ్యులు అక్కడకు చేరుకుని గుండెలవిసేలా రోదించారు. దినేష్ తండ్రి గుగులోత్ లాలు ఫిర్యాదుతో కేసు నమోదైంది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, MIRIYALA MINAKSHI DEVI CHANGED MY NAME AS MIRIYALA MEENAKSHI DEVI W/o. MIRIYALA SREEHARI, R/o. Q.NO. SPL-B-174, LINE NO. 10, WRITER BASTHI, KOTHAGUDEM-507101, BK DIST KMM

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501-All

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం-16k to 18k ఏజెంట్ కమిషన్ 6k, Ph: 9640468899, 9640258899.

NT-320252-All

★ Wanted Security Guards & Marketing Officers M/F at Sangareddy Sal: 25,000/-, Q: Degree, Age: 20 to 30 Yrs, Speak English & Hindi, Ph: 9490463421, 7972992966, 7093456901

NT-317971-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

PLOT FOR SALE

★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాదారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.

KMM-NT-320527

HMDA అప్రూవ్డ్ ప్లాట్లు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.

NT-320354

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచింపడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.